మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

ఏప్రిల్, 2022 సంపుటి 11, సంచిక 11

www.namastenri.net






కెటిఆర్ అమెరికా పర్యటన సక్సెస్ 4వ పేజీలో...

చార్లోట్టే ఎన్ ఆర్ ఐ ఆధ్వర్యంలో టిడిపి 40 వసంతాల సంబరాలు

Toll-Free: 767-100-4000

NCC Urban

# Most of the times in our lives, we end up with regret. Don't let this repeat again.



6 Blocks are Handed Over
Few Flats are available in Block-7 to 12

## NCC URBAN ONE

@ NARSINGI CIRCLE

Integrated township with gated community residential and commercial at the most happening place Narsingi Circle

RERA No: Po2400000379 For Blocks - 6, 8 & 12

- 3 & 4 BHK Luxury Units
- All Premium Facilities
- Excellent Lobbies Wide Corridors
- Spacious Floor Plans
- Lush Greens
- Clubhouse with Amenities

**Premium Blocks - 9 & 10 with 3380sft units**

Exclusivity always meant for Exclusive people like you

NCC Urban Gardenia @ GACHIBOWLI

Premium Confominiums of 4 BHK Simplex & 5 BHK Duplex



Contact: 99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961, 91001 77701 saleshyd@nccurban.com | www.nccurban.com

TRIPURA
CONSTRUCTIONS

# EVERYONE DESERVES THE OPPORTUNITY OF HOME





**Green Alpha** as the name proclaims, has greenery everywhere around the 6 majestically constructed towers with 10 floors in each. This is the first-ever high rise gated community with green buildings – vertical forest apartments, one of its kind in Hyderabad. This greenery is bizarre. These are vertical gardens with a dense green forest – wrap like elegance, forming an exquisite canopy over the township of **GREEN ALPHA @ Tellapur.** Tall plants, thick shrubs, flowering creepers bring a slice of nature as a canopy over the towers and the flora is seen inside the apartments too.

TRIPURA Landmark-III
Bowrampet, Hyderabad

Third in the string of the well built Landmark Series, **Tripura Landmark III,** is yet another fabulous venture of Tripura Constructions. These are magnificently built **3BHK duplex** independent luxurious villas built in a gated villa community **@Bowrampet. Tripura Landmark III** is well connected to Hi-Tech City and ORR.






**Tripura's Inlands** is spread across an area of **400 acres of land,** with thick vegetation land of different, varieties of plants and trees. Apart from these amazing features Tripura's Inlands also has a club house. This club house serves various purposes, it has open functional space to celebrate beautiful occasions of life.




**Tripura Resort & Farmlands** is the best choice. This venture is located on a vast expanse of **40 + acres at Erlapally.** Remoteness from the busy areas creates serenity and tranquillity in these lush green resorts. An attractive arch welcomes you at the entrance of these **Farmland**

Scan the **QR CODE** to connect with us on **WhatsApp**

www.tripuraconstructions.com | www.tripurarealestates.com

**+91 73040 25025 | +91 91004 47761**

Add: OPP to Film nagar temple, Above BOI bank, Plot No.2, Laxmi Ganpathi Nilayam, Road Number 76, Film Nagar, Hyderabad, Telangana 500096.

**Sales@tripuraconstructions.com**

# భారీ పెట్టుబడులే లక్ష్యంగా సాగిన కేటీఆర్ 12రోజుల అమెరికా పర్యటన




రాష్ట్రానికి భారీ పెట్టుబడులే లక్ష్యంగా ఇటీవల 12 రోజులపాటు అమెరికాలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పర్యటించి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. పెట్టుబడుల సాధనకోసం మంత్రి కేటీఆర్‌తో పాటు ఆయన బృందం అమెరికా వెళ్లి వివిధ నగరాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలను, ఎన్నారైలను కలుసుకుంది. వివిధ కంపెనీల అధిపతులతో చర్చలు జరిపిన తరువాత పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు, విస్తరణకు ముందుకు వచ్చాయి. ఫార్మా, లైఫ్‌సైన్సెస్, ఎలక్ట్రికల్ వెహికల్, ఫిష్ ప్రాసెసింగ్, ఐటీ కంపెనీలు రాష్ట్రంలో దాదాపుగా రూ. 8 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఈ మేరకు ఆయా కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. న్యూయార్క్‌లోని అడ్వెంట్ ఇంటర్నేషనల్ కంపెనీ రూ. 1,750 కోట్లతో హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ముందుకొచ్చింది. అదేవిధంగా న్యూజెర్సీ కేంద్రంగా పనిచేస్తున్న స్లేబ్యాక్ ఫార్మా సంస్థ సీఈవో అజయ్‌సింగ్ రూ. 150 కోట్లు పెట్టుబడి పెడుతామని ప్రకటించారు. మెడికల్ డివైజెస్ తయారీ సంస్థ ఫార్మకోపియా రూ. 1,525 కోట్లతో హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అధునాతన ల్యాబ్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ లూసిడ్ మోటర్స్ సీఈవో, సీటీవో పీటర్ రాలిన్సన్, సంస్థ ఇంజినీరింగ్ విభాగం సీనియర్ డైరెక్టర్ జేమ్స్ హాకిన్స్‌తో మంత్రి కేటీఆర్ శాన్ హొసెలో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాల రంగానికి ఉన్న అవకాశాలను, రాష్ట్రంలోని సాఫ్ట్‌వేర్ రంగం అభివృద్ధిని వారికి వివరించారు. శాన్‌హొసె పర్యటనలో భాగంగా ఐప్లైడ్ మెటీరియల్స్ సంస్థ సీనియర్ ఉపాధ్యక్షుడు, సీటీవో ఓమ్ నలమసుతో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ భేటీ అయ్యారు. తెలంగాణలో అమలుచేస్తున్న పారిశ్రామిక స్నేహపూర్వక విధానాలు, పరిశోధన-అభివృద్ధి, కాంపోనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో హైదరాబాద్‌లోని అవకాశాలను ఆయనకు వివరించారు. ప్రపంచ ప్రఖ్యాత మెడికల్ డివైసెస్ తయారీ కంపెనీ కన్ఫ్లుయెంట్ మెడికల్ కంపెనీ హైదరాబాద్‌లో తన యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. పైలట్ ప్రాతిపదికన ఒక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నది. ఏడాదిలో భారీగా విస్తరించాలని ప్రణాళికలు రూపొందించింది. అమెరికాలో మంత్రి కేటీఆర్‌తో సమావేశమైన కంపెనీ చైర్మన్, సీఈవో డీన్ షావర్ ఈ మేరకు ప్రకటించారు. భారతదేశానికి తొలిసారిగా అత్యంత అధునాతన టెక్నాలజీని తీసుకురావాలన్న లక్ష్యంతో హైదరాబాద్ నగరాన్ని తమ గమ్యస్థానంగా ఎంచుకున్నామని, భవిష్యత్తులో తమ కంపెనీని భారీగా విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నామని చెప్పారు. ప్రపంచంలోనే అత్యధికంగా తిలాపియా చేపలను ఎగుమతి చేసే ఫిష్ ఇన్ కంపెనీ తెలంగాణలో రూ.వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. అమెరికాలో మంత్రి కేటీఆర్‌తో సమావేశం అనంతరం కంపెనీ సీఈఓ మనీష్ కుమార్ ఈ మేరకు ప్రకటించారు. రూ. వెయ్యి కోట్లతో పూర్తిస్థాయి ఇంటిగ్రేటెడ్ ఫ్రెష్ వాటర్ ఫిష్ కల్చర్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయనున్నామని వెల్లడించారు. దీంతో ఐదు వేల మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు.



ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన రంగంలో మరొక ప్రముఖ కంపెనీ అయిన ఫిస్కర్.. హైదరాబాద్‌లో ఐటీ, డిజిటల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. లాస్ ఏంజెల్స్‌లోని ఆ కంపెనీ ప్రధాన కార్యాలయంలో సీఈఓ హెన్రిక్ ఫిష్కర్, సీఎఫ్‌వో గీతా ఫిస్కర్‌తో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వాహన పరిశ్రమకు తెలంగాణనే గమ్యస్థానంగా మారబోతుందని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలను తమ ప్రభుత్వం తీసుకుందని ఫిస్కర్ ప్రతినిధులకు మంత్రి కేటీఆర్ వివరించారు.

సాఫ్ట్‌వేర్, వైర్‌లెస్ టెక్నాలజీ, సెమికండక్టర్ రంగాల్లో అంతర్జాతీయ దిగ్గజంగా పేరుపొందిన క్వాల్కమ్ సంస్థ ప్రపంచంలోనే తమ రెండో అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్‌లో త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపింది. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కేటీఆర్ శాండియాగోలోని క్వాల్కమ్ కంపెనీ ప్రధాన కార్యాలయంలో సంస్థ సీఎఫ్‌వో ఆకాష్ పాల్కివాల, ఉపాధ్యక్షుడు జేమ్స్ జిన్, లక్ష్మీ రాయపూడి, పరాగ్ అగాసే, డైరెక్టర్ దేవ్‌సింగ్‌తో కూడిన సీనియర్ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఆ సమయంలో కంపెనీ ప్రతినిధులు హైదరాబాద్ నగరంలో వివిధ దశల్లో 3904.55 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నట్లు తెలియజేశారు.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన కాల్‌అవే గోల్ఫ్ కంపెనీ హైదరాబాద్‌లో డిజిటెక్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అమెరికాలో పర్యటిస్తున్న మంత్రి కేటీఆర్‌తో



ఆ కంపెనీ ప్రముఖులు ఈ విషయమై చర్చలు జరిపారు. అనంతరం ఈ ప్రకటనను విడుదల చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటుచేయనున్న డిజిటెక్ సెంటర్‌లో 300 మంది సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్‌కు ఉపాధి లభించనుంది. ఈ కేంద్రం డేటా అనలిటిక్స్‌తోపాటు ఆ కంపెనీ గ్లోబల్ ఆపరేషన్స్‌కు ఐటీ బ్యాకెండ్ సపోర్ట్‌ను అందించనుంది. కాగా, ఈ సమావేశంలో తెలంగాణలో స్పోర్ట్స్ టూరిజం, తయారీలాంటి ఇతర సహకార అవకాశాలపై చర్చించారు. డిజిటెక్ సెంటర్ ఏర్పాటుకోసం దేశంలోని వివిధ నగరాలను పరిశీలించిన కాల్‌అవే కంపెనీ, చివరగా హైదరాబాద్‌ను ఎంచుకోవడం విశేషం.



**కేటీఆర్ అమెరికా పర్యటనలో భాగంగా అటా ప్రెసిడెంట్ భువనేశ్ భుజాల**

## వివిధ దేశాల్లో... తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరిగిన

# టీడీపీ 40వ వార్షికోత్సవం




తెలుగు వారి ఆత్మగౌరవం నినాదంతో విశ్వవిఖ్యాత, నట సార్వభౌమ 'నందమూరి తారక రామారావు' ఏర్పాటు చేసిన తెలుగు దేశం పార్టీ తెలుగోడి సత్తాను గల్లీ నుంచి ఢిల్లీ వరకు వినిపించేలా చేసింది. ప్రాంతీయ పార్టీలు తలచుకుంటే జాతీయ పార్టీలను మట్టి కరిపించగలవని నిరూపించిన పార్టీగా చరిత్ర సృష్టించిన తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ తర్వాత పగ్గాలు చేపట్టిన, ప్రస్తుత అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం పార్టీని జాతీయ స్థాయిలోకి తీసుకువెళ్లారు. జాతీయ రాజకీయాలలోను పార్టీకి ఎనలేని గుర్తింపు తీసుకువచ్చారు. అనేక రూపాల్లో జాతీయ స్థాయిలోనూ చంద్రబాబు తనదైన శైలిలో దూకుడు ప్రదర్శించి పార్టీ సత్తా చాటారు. ఉమ్మడి రాష్ట్రంతో సహా నవ్యాంధ్రలోనూ అనేక సంచలనాలకు చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ వేదికగా మారింది. 1983లో అన్నగారు స్థాపించిన ఈ పార్టీ తాజాగా 40 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఇరు తెలుగు రాష్ట్రాలతోపాటు అమెరికా ఇతర దేశాల్లో టీడీపీ శ్రేణులు టీడీపీ 40వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాయి.

తెలుగుదేశం నాయకులు తణుకు మాజీ శాసనసభ్యుడు రాధాకృష్ణ ఆరిమిల్లి (షార్లెట్‌లో), మాజీ శాసన మండలి సభ్యుడు రవిచంద్ర బీద (చికాగోలో), జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ కొమ్మారెడ్డి (డల్లాస్‌లో), పశ్చిమ గోదావరి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బాపిరాజు ముళ్ళపూడి (డల్లాస్‌లో), టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శులు బుచ్చి రాంప్రసాద్ కలపటపు మరియు మోహన కృష్ణ మన్నవ (న్యూజెర్సీలో) ప్రత్యక్షంగా ఈ వేడుకల్లో పాల్గొని ఎన్నారై టీడీపీ అభిమానులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.

ఇక తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షులు మరియు టెక్కలి శాసనసభ్యులు అచ్చెన్నాయుడు కింజరపు, రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు, టీడీపీ వ్యవస్థాపక సభ్యుడు బుచ్చయ్య చౌదరి గోరంట్ల, పాలకొల్లు శాసనసభ్యులు రామానాయుడు నిమ్మల, విజయవాడ తూర్పు శాసనసభ్యులు రామ్మోహన్ గద్దె, అద్దంకి శాసనసభ్యులు రవి గొట్టిపాటి, పర్చూరు శాసనసభ్యులు సాంబశివరావు ఏలూరి, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు రామ్మోహన్ నాయుడు కింజరపు, దెందులూరు మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చింతమనేని, నర్సీపట్నం మాజీ శాసనసభ్యులు అయ్యన్నపాత్రుడు చింతకాయల, మైలవరం మాజీ శాసనసభ్యులు ఉమామహేశ్వర్ దేవినేని, పొన్నూరు మాజీ శాసనసభ్యులు నరేంద్ర ధూళిపాళ్ల మరియు విజయవాడ మాజీ మేయర్ అనూరాధ పంచుమర్తి తదితరులు జూమ్ మీటింగ్ ద్వారా ఎన్నారైలను ఉద్దేశించి ప్రసంగించి వారిని ఉత్తేజపరిచారు.

కాలిఫోర్నియాలో జరిగిన టీడిపి 40వ వార్షికోత్సవ వేడుకల్లో తెలుగు దేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మిల్‌పిటాస్‌లోని స్వాగత్ రెస్టారెంట్‌లో జరిగిన ఈ వేడుకల్లో ఎన్నారై తెలుగుదేశం పార్టీ నాయకుడు జయరాం కోమటి ఈ సందర్భంగా 40వ వార్షికోత్సవ కేక్‌ను కట్ చేశారు. ఎన్నారై టీడీపీ అట్లాంటా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించారు. స్థానిక బావర్చి రెస్టారెంట్ ఈవెంట్ హాల్లో నిర్వహించిన ఈ వేడుకలలో సుమారు 150 మంది పాల్గొన్నారు. మురళి బొడ్డు మరియు వినయ్ మద్దినేని ఈ కార్యక్రమాన్ని ముందుండి సమన్వయం చేసారు. నార్త్ కరొలినా రాష్ట్రంలోని ఛార్లెట్ నగరంలో ఎన్నారై టీడీపీ షార్లెట్ చాప్టర్ ఆధ్వర్యంలో టీడిపి 40వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. రాయలసీమ నుంచి అనంతపూర్ మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, కృష్ణా జిల్లా పెనమలూరు మాజీ శాసనసభ్యులు బోడే ప్రసాద్ ఆన్ లైన్ లో జూమ్ మీటింగ్ ద్వారా పాల్గొనడంతో అందరి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎన్నారై టీడీపీ సీటెల్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంతోమంది తెలుగుదేశం పార్టీ అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. న్యూజెర్సీలో తెలుగుదేశం పార్టీ 40వ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఎన్నారై టీడిపి నాయకుడు మోహన్ కృష్ణ మన్నవ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పలువురు ఎన్నారై అభిమానులు పాల్గొన్నారు. ఎన్నారై తెలుగుదేశం అమెరికా విభాగం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 40వ ఆవిర్భావ దినోత్సవాన్ని డిట్రాయిట్‌లో









మహా సిటీ నమస్తే NRI.నెట్
World Digital News Portal For NRI Telugus
www.namastenri.net

RNI APTEL/2010/34498

Voume:11 APRIL: 2022 Issue: 11

Chief Editor:
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Executive Editor:
Thammineni Mallikarjun

Manager advertising:
Krishna

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కువైత్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి సుధాకరరావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రస్తుతం కువైట్లో ఉన్న కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా ఎక్కువ అభిమానులు ఒకేచోట గుమ్మిగూడకుండా కువైత్‌లోని వివిధ ప్రాంతాలలో ఈ వేడుకలను చేసుకున్నారు. అబుహలిఫా, ఫహాహీల్, మహబూలా, సాల్మియా, హవల్లీ, ఖాద్సియా, ఫర్వానియా,



ఆర్దియా ప్రాంతాలలో ఆయా ఏరియాలలో ఉన్న టీడీపీ అభిమానులతో ఈ వేడుకలు జరిగాయి.

**యూరప్‌లోని 40 నగరాల్లో**

'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు' అనే నినాదంతో, తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే లక్ష్యంగా ఉనికిలోకి వచ్చి , బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూ, తెలుగుదేశం పార్టీ 40 వసంతాల పూర్తి చేసుకున్న శుభ వేడుకను యూకే , యూరప్ లోని దాదాపు 40కి పైగా నగరాల్లో ఎన్నారై తెలుగుదేశం శ్రేణులు.. ఎన్నారై టీడీపీ నేత వేణు మాధవ్ పోపూరి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఈ వేడుకలను నిర్వహించాయి.

యూకే యూరప్‌లోని ఎన్నారై కౌన్సిల్ సభ్యుల సమన్వయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రతి ప్రాంతం నుంచి పాల్గొన్న తెలుగుదేశం శ్రేణులు, అభిమానులు తెలుగు కళామ్మ తల్లి



ముద్దు బిడ్డ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావును.. జోహార్ ఎన్టీఆర్..జోహార్.. అంటూ స్మరించుకున్నారు. 'జై బాబు..జై జై బాబు' అంటూ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడి నాయకత్వాన్ని బలపరిచారు. పార్టీని బలోపేతం చేయడానికి పార్టీ అధినాయకత్వం, స్థానిక కార్యకర్తలతో సమిష్టిగా కృషి చేసి తిరిగి తెలుగుదేశం జెండా గర్వంగా ఎగిరేలా చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలు, రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాలు, రాష్ట్రాన్ని అప్పుల ఊబిగా మారుస్తున్న తీరు, ప్రజాజీవితం ఎంత దుర్భరంగా మారిందనే అంశాలను అన్ని రకాల మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని తెలియజేశారు.

యూరోప్ టీడీపీ కౌన్సెలర్స్ యూకే – ప్రసన్న నాదెండ్ల , నరేష్ మల్లినేని, చక్రి మొవ్వ , శ్రీకాంత్ యర్రం , మహేంద్ర తాళ్లూరి



, నారాయణ రెడ్డి , విక్రమ్ పరిటాల, శివరాం కూరపాటి , సురేష్ కోరం, జయ్ కుమార్ గుంటుపల్లి, భాస్కర్ అమ్మినేని, ప్రభాకర్ అమిరినేని, శ్రీనివాస్ లగడపాటి, సుందర్ రాజు, శ్రీ కిరణ్ పరుచూరి, శ్రీనివాస్ పాలడుగు, భానూజి కుక్కల, చందు నారా, శ్రీధర్ నారా, చందు జాస్తి, యస్వంత్, రవితేజ లింగ, హర్ష చప్పిడి, మహేశ్వర్ కందుల, రూప్ తేజ, లీలా సాయి ఈదర, రవితేజ నల్లమోతు, నరేంద్ర ములకలపల్లి, సాయి కుర్ర, అభినయ్ కాపా, రవికిరణ్ అర్వపల్లి, వేణు పంగులూరి, మురళి రాపర్ల(ఐర్లాండ్), టిట్టు మద్దిపట్ల , శివ(జర్మనీ), మహేష్(ఫ్రాన్స్), దినేష్ కుదరవల్లి(బెల్ఫాస్ట్), దినేష్ వర్మ(బ్రస్సెల్స్), చందు(పోలాండ్) ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.



# ఏపీ కేబినేట్ ... కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొత్త మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసింది. రాష్ట్ర సచివాలయం సమీపంలోని పార్కింగ్ ప్రదేశం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై మంత్రులు ప్రమాణం చేశారు. గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ కొత్త మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తొలుత సత్తెనపల్లి ఎమ్మెల్యే అంబాటి రాంబాబు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అంజాద్ బాషా (కడప), ఆదిమూలపు సురేష్ (ఎర్రగొండపాలెం), బొత్స సత్యనారాయణ (చీపురుపల్లి), బూడి ముత్యాల నాయుడు (మాడుగుల)తో గవర్నర్ ప్రమాణం చేయించారు. ఆ తర్వాత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్),చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ (రామచంద్రాపురం), దాడిశెట్టి రాజా (తుని), ధర్మాన ప్రసాదరావు (శ్రీకాకుళం), గుడివాడ అమర్‌నాథ్ (అనకాపల్లి), గుమ్మనూరు జయరామ్ (ఆలూరు), జోగి రమేశ్ (పెడన), కాకాణి గోవర్ధన్‌రెడ్డి (సర్వేపల్లి), కారుమూరి నాగేశ్వరరావు (తణకు), కొట్టు సత్యనారాయణ (తాడేపల్లిగూడెం), నారాయణస్వామి (గంగాధర నెల్లూరు), ఉష శ్రీచరణ్ (కల్యాణదుర్గం), మేరుగు నాగార్జున (వేమూరు), పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (పుంగనూరు), పినిపె విశ్వరూప్ (అమలాపురం), పీడిక రాజన్నదొర (సాలూరు), ఆర్కే రోజా (నగరి) సీదిరి అప్పలరాజు (పలాస), తానేటి వనిత (కొవ్వూరు), విడదల రజని ( చిలకలూరి పేట) మంత్రులుగా ప్రమాణం చేశారు.

ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రితో మంత్రులు గ్రూపు ఫోటో దిగారు. ఆ వెంటనే సచివాలయంలో గవర్నర్, సీఎం, కొత్త, పాత మంత్రులు, అధికారులకు తేనీటి విందుకు హాజరయ్యారు. ఇదిలా ఉంటే.. అనుభవం, సామాజిక సమీకరణలు దృష్టిలో ఉంచుకుని సీఎం వైఎస్ జగన్.. పాత, కొత్త కలయికతో కొత్త మంత్రివర్గాన్ని కూర్పు చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు, మహిళలకు మంత్రివర్గంలో పెద్దపీట వేశారు.

### బిసిలకు ప్రాధాన్యం

ముఖ్యమంత్రి జగన్ తన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో బీసీలకు ప్రాధాన్యం ఇచ్చారు. అతి పెద్ద సామాజికవర్గాలను మరోసారి తమపార్టీ వైపు ఉండేలా ఈ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణను జగన్ ఉపయోగించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఏపీగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ఏలుబడిలో బీసీలకు పెద్దగా ప్రాధాన్యత దక్కలేదు. దాంతో ఎన్టీయార్ తెలుగుదేశం పార్టీని పెట్టిన తరువాత వారిని తనవైపుకు తిప్పుకున్నారు. అప్పటి నుంచి టీడీపీతో రాజకీయాల్లో ఉన్నత స్థానాలను అందుకున్న బీసీలు దశాబ్దాల తరబడి ఆ పార్టీ కొమ్ము కాశారు. విభజన ముందు దాకా తీసుకుంటే కాంగ్రెస్ టీడీపీల మధ్యనే భీకర పోరు ఉండేది. అప్పట్లో కాంగ్రెస్ కి ఎస్సీ ఎస్టీ మైనారిటీలు సపోర్టుగా ఉంటే బీసీలు టీడీపీకి వెన్నుదన్నుగా ఉండేవారు. ఇక ఏపీ రెండు గా విభజించాక నవ్యాంధ్రలో సామాజిక వర్గాల సమీకరణలు మరింతగా ముందుకు దూసుకు వచ్చాయి. ఆ విధంగా ఆలోచిస్తే కనుక బీసీలు టీడీపీని 2014 దాకా అంటిపెట్టుకుని ఆ పార్టీకే ఓటు వేశారు. బీసీలు ఫస్ట్ టైమ్ 2019 ఎన్నికల్లో వైసీపీ వైపు వచ్చారు. అలా వచ్చిన వారితోనే బంపర్ విక్టరీ వైసీపీ సొంతం అయింది. ఇపుడు చూస్తే బీసీలను వెనక్కు పోనీయకుండా గట్టి రాజకీయ సామాజిక బంధం పెనవేయాలని వైసీపీ మాస్టర్ ప్లాన్ రూపొందించి ఈ మంత్రివర్గ విస్తరణలో వారికి మరింత ప్రాధాన్యం ఇచ్చింది.

### అసంతృప్తి నేతల గైర్హాజరు

ఏపీలో మంత్రివర్గ విస్తరణ చిచ్చు పెట్టింది. ఈ ప్రమాణ స్వీకారానికి అసంతృప్తనేతలు డుమ్మాకొట్టారు. పదవులు దక్కకపోవడంతో సెక్రటేరియట్ దరిదాపులకు కూడా రాలేదు. పదవులు దక్కకపోవడంతో సుచరిత పిన్నెల్లి కరణం ధర్మశ్రీ బాలినేనిలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. ఇక నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఉదయభానులు కూడా తమ జిల్లాలకే పరిమితమయ్యారు. వీరిని బుజ్జగించేందుకు వైసీపీ కీలక నేతలు ప్రయత్నాలు చేస్తున్నా ఫలితం కానరావడం లేదు. వైసీపీ అధిష్టానం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. మొదటి కేబినెట్ విస్తరణలో ఎక్కడా అసంతృప్తి వ్యక్తం కాలేదు. రెండోసారి మాత్రం అందరూ ఆశావహులు ఎక్కువ కావడంతో వైసీపీలో పెద్ద చిచ్చుపెట్టేలా ఉంది. పదవులు ఆశించి దక్కించుకోని నేతలు వాళ్ల అనుచరులు రోడ్డెక్కుతూ ఆగ్రహజ్వాలలతో రగిలిపోతున్నారు. కొందరు అలక వహించారు. మరికొందరు కన్నీరు పెట్టుకున్నారు. ఇంకొందరు పదవులకే రాజీనామాలు చేశారు. ఇక నేతల అనుచరులైతే రోడ్డెక్కి రచ్చ చేస్తున్నారు.

## ఏపీ మంత్రులకు శాఖల కేటాయింపులు

కొత్త కేబినెట్‌లో ఐదుగురికి డిప్యూటీ సీఎంలుగా అవకాశం కల్పించారు. రాజన్న దొర, కొట్టు సత్యనారాయణ, బూడి ముత్యాల నాయుడు, అంజాద్ బాషా, నారాయణ స్వామిలకు ఉప ముఖ్యమంత్రి హోదా కల్పించారు.

| | |
|---|---|
| అంబటి రాంబాబు | : జలవనరుల శాఖ |
| ఆంజాద్ బాషా | : మైనార్టీ సంక్షేమ శాఖ (డిప్యూటీ సీఎం) |
| ఆదిమూలపు సురేష్ | : మున్సిపల్ శాఖ, అర్బన్ డెవలప్‌మెంట్ |
| బొత్స సత్యనారాయణ | : విద్యాశాఖ |
| బూడి ముత్యాల నాయుడు | : పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (డిప్యూటీ సీఎం) |
| బుగ్గన రాజేంద్రనాథ్ | : ఆర్థిక, ప్రణాళిక శాఖ, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవరాహాల శాఖ |
| చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ | : బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, ఐ అండ్ పీఆర్ |
| దాడిశెట్టి రాజా | : రోడ్లు, భవనాల శాఖ |
| ధర్మాన ప్రసాదరావు | : రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ |
| గుడివాడ అమర్‌నాథ్ | : పరిశ్రమల శాఖ |
| గుమ్మనూరు జయరాం | : కార్మిక శాఖ |
| జోగి రమేష్ | : గృహనిర్మాణ శాఖ |
| కాకాణి గోవర్ధన్‌రెడ్డి | : వ్యవసాయం, సహకార, మార్కెటింగ్ శాఖ |
| కారుమూరి వెంకట నాగేశ్వరరావు | : పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖ |
| కొట్టు సత్యనారాయణ | : దేవాదాయ శాఖ (డిప్యూటీ సీఎం) |
| నారాయణ స్వామి | : ఎక్సైజ్ శాఖ (డిప్యూటీ సీఎం) |
| ఉషాశ్రీ చరణ్ | : స్త్రీ శిశు సంక్షేమ |
| మేరుగ నాగార్జున | : సాంఘిక సంక్షేమ శాఖ |
| పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి | : విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ, అటవీ-పర్యావరణ శాఖ |
| పినిపే విశ్వరూప్ | : రవాణా శాఖ |
| రాజన్న దొర | : గిరిజన సంక్షేమశాఖ(డిప్యూటీ సీఎం) |
| ఆర్కే రోజా | : టూరిజం, సాంస్కృతిక, యువజన శాఖ |
| సీదిరి అప్పలరాజు | : పశుసంవర్ధక, మత్స్య శాఖ |
| తానేటి వనిత | : హోంశాఖ, ప్రకృతి విపత్తుల నివారణ |
| విడదల రజిని | : వైద్యం ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్యవిద్య |

# ఘనంగా ఉగాది వేడుకలు...



***తె**లుగురాష్ట్రాలతోపాటు, వివిధ దేశాల్లో ఉన్న తెలుగువారు అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయంగా శుభకృతు నామ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, ఘనంగా ఉగాది వేడుకలను నిర్వహించారు.*

సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను స్థానిక సెరంగూన్ రోడ్లోని శ్రీ శ్రీనివాస పెరుమాళ్ దేవాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా,గోవింద నామస్మరణల మధ్య నిర్వహించారు. కళ్యాణోత్సవానంతరం శ్రీవారు ఆస్థానంలో ఉండగా నిర్వహించిన పంచాంగ శ్రవణంను అందరూ ఆసక్తిగా ఆలకించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీవారి కళ్యాణోత్సవానికి సింగపూర్ న్యాయ, హోం అఫైర్స్ శాఖ మంత్రి కె షణ్ముగం సన్నిధిలో ఆశీస్సులు పొందారు. తెలుగు సమాజం అధ్యక్షులు కోటిరెడ్డి మాట్లాడుతూ తెలుగువారందరికీ శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలపటంతో పాటు ఈ ఉగాది నాడు సుమారు 4000 మందికి సింగపూర్‌లోనే అరుదుగా లభించే వేపపువ్వు అందించామని, సంప్రదాయబద్ధంగా తయారుచేసిన షడ్రుచుల సమ్మిళితమైన ఉగాది పచ్చడి ని ప్రత్యేక ప్యాకెట్ రూపంలో సుమారు 5000 మందికి పైగా అందించామని తెలియచేసారు.

## కాలిఫోర్నియాలో...

కాలిఫోర్నియాలో తెలుగువారు ఉగాది వేడుకలను వైభవంగా నిర్వహించుకున్నారు. బే ఏరియా తెలుగు సంఘం (బాటా) ఆధ్వర్యంలో శుభకృతు నామ సంవత్సర ఉగాది వేడుకలు జరిగింది. కాలిఫోర్నియాలోని మిల్పిటాస్‌లోని ఇండియా కమ్యూనిటీ సెంటర్‌లో జరిగిన ఈ వేడుకలకు దాదాపు 3000 మందికి పైగా హాజరయ్యారు. వేడుకలు ఉదయం 10 గంటలకు యూత్ టాలెంట్ షో (క్లాసికల్ మరియు ఫిల్మ్, జానపద విభాగాల్లో నృత్యం, గానం)తో ప్రారంభమై, సాంస్కృతిక కార్యక్రమాల శ్రేణితో రాత్రి 11 గంటల వరకు కొనసాగింది. ప్రధాన సాంస్కృతిక కార్యక్రమం సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభమైంది. నృత్యమానస పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ వారిచే శాస్త్రీయ నృత్య కార్యక్రమంతో ప్రారంభమైంది. తర్వాత 100 మందికి పైగా చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు కుర్రాల్లోయ్ కుర్రాళ్ళు, జోరుగా హుషారుగా, కేరింత (రెట్రో డ్యాన్స్ హిట్‌లు), కవ్వింత, యు-ంవతరంగం, నాటు నాటు (బాటా యూత్ టీమ్ తాజా హిట్‌లకు ఫుట్ ట్యాపింగ్ డ్యాన్స్‌లు)తో కార్యక్రమాలు అదిరిపోయాయి. జాతి రత్నాలు హాస్యనాటిక ఎంతో




నవ్వించింది. చివరగా అందరూ ఎదురుచూసిన సింగర్ మనీషా లైవ్ సంగీత కచేరీ జరిగింది. మనీషా మాట్లాడుతూ, బాటా వేడుకల్లో ప్రదర్శన ఇవ్వడం చాలా థ్రిల్‌గా ఉందని, చిన్నప్పుడు కలిగిన మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంది. ఆమె పాత హిట్‌లు (60/70లు) మరియు తాజా చార్ట్ బస్టర్ హిట్‌లతో లైవ్ సంగీత కచేరీని అందరినీ మైమరపింపజేసేలా పాడింది.

బాటా ప్రెసిడెంట్ హరినాథ్ చికోటి ఈ గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రేక్షకులకు మరియు పాల్గొన్నవారికి ధన్యవాదాలు తెలిపారు. కష్టపడి పనిచేసిన వాలంటీర్లందరినీ ఆయన అభినందించారు, బాటా బృందానికి ధన్యవాదాలు తెలిపారు. స్పాన్సర్లను కూడా వేదికపై ఆహ్వానించి బాటాకు వారు ఇస్తున్న మద్దతుకు ధన్యవాదాలు తెలియజేసింది.

## సిలికానాంధ్ర ఉగాది ఉత్సవాలు....

మిల్పిటాస్ నగరంలో సిలికానాంధ్ర నిర్వహించిన శుభకృత్ నామ ఉగాది ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగింది. వందల సంఖ్యలో హాజరైన తెలుగు కుటుంబాలను ముందుగా




భారతదేశంనించి ప్రత్యేకంగా తెప్పించిన వేపపువ్వుతో చేసిన ఉగాది పచ్చడితో నిర్వాహకులు ఆహ్వానించారు. కార్యక్రమం బ్రహ్మశ్రీ మారేపల్లి నాగవేంకటశాస్త్రి వేదపఠనంతో మొదలయింది. ఆ తరువాత ఈ కొత్తసంవత్సరంలో రాబోయే ఫలితాలను తమ పంచాంగపఠనంతో వివరించారు. మధుబాబు ప్రఖ్య సంచాలకత్వంలో ప్రాంతీయ తెలుగుకవుల స్వీయ కవితాపఠనం జరిగింది. దీనిలో శ్రీమతి స్వాతి చీమకుర్తి, వంశీకృష్ణ ప్రఖ్య, రావు తల్లాప్రగడ, మారేపల్లి వేంకటశాస్త్రి పాల్గొన్నారు. రావు తల్లాప్రగడ వినూత్నంగా చిరంజీవి అమోఘ్ కూచిభొట్ల మృదంగ వాద్య సహకారంతో చేసిన కవితాగానం, మధు ప్రఖ్య ఛలోక్తులు సభికులను అమితంగా ఆకట్టుకున్నాయి. స్వర్గీయ శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి 10 పాటలను ఎంచుకొని "ఆంధ్రకాహళి" శీర్షికన సూర్య వక్కలంక స్వరపరచగా సిలికానాంధ్ర సభ్యులు దశాబ్దం క్రిందట ఉగాది ఉత్సవంలోప్రదర్శించారు. ఈ నాడు మళ్ళీ అదే సభ్యులు మళ్ళీ అవే గీతాలను తమ పిల్లలతో కలిసి పాడి వినిపించిన వసంత గానలహరికి ప్రేక్షకులు మిన్నంటిన కరతాళధ్వనులతో అభినందించారు. చివరగా శ్రీ దిలీప్ కొండిపర్తి దర్శకత్వంలో, ప్రదర్శించిన నాటిక "ఆదుర్దా వద్దు, ఆనందం ముద్దు" ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది. శ్రీనివాస్ ప్రభల రచించిన ఈ నాటికలో రామకృష్ణ కాజా, శ్రీమతి కాత్యాయని ధూళిపాళ్ళ, అనిల్ చింతలపాటి, దీనబాబు కొండుభొట్ల పాత్రలు పోషించగా, దిలీప్ కొండిపర్తి ఒక ప్రత్యేక పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటూ, ఉగాది సందర్భంగా పిల్లలకు నిర్వహించిన భాషా వికాస పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

## టెక్సాస్ రాష్ట్రంలో తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు

డల్లాస్ (టెక్సాస్): శ్రీ శుభ కృత్ నామ నూతన సంవత్సర ఉగాది పర్వదిన సందర్భంగా టెక్సాస్ రాష్ట్ర గవర్నర్ గ్రెగ్ అబ్బాట్ 2022 ఏప్రిల్ 2వ తేదీని తెలుగు భాషా వారసత్వ దినంగా ప్రకటించారు. ఈ మేరకు ప్రముఖ ప్రవాస భారతీ-య నాయకులు, ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్షిప్ కౌన్సిల్



అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్ తోటకూర పత్రికా ప్రకటన విడుదల చేశారు. టెక్సాస్ రాష్ట్రంలో వివిధ నగరాలలో నివశిస్తున్న లక్షలాది తెలుగు కుటుంబాల వారు విభిన్న సంస్కృతుల వారితో మమేకమవుతూ విద్య, వైద్య, వాణిజ్య, ప్రభుత్వ, కళా రంగాలలో తెలుగువారు పోషిస్తున్న పాత్ర మరువలేనిదని టెక్సాస్ రాష్ట్ర గవర్నర్ గ్రెగ్ అబ్బాట్ అన్నారు. తెలుగు వారికున్న క్రమశిక్షణ, కుటుంబ విలువల పట్ల గౌరవం, వృత్తిపట్ల నిభద్దత, విద్య పట్ల శ్రద్ధ ఇతరులకు ఆదర్శప్రాయం అన్నారు. టెక్సాస్ రాష్ట్రంలో తెలుగు భాష మాట్లాడే వారి సంఖ్య నానాటికీ పెరుగుతోందని వారు తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకుంటూనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఆ అధికారిక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## జర్మనీలో ఘనంగా ఉగాది వేడుకలు

జర్మనీలో మన తెలుగు అసోసియేషన్ (MATA) ఆధ్వర్యంలో ఉగాది-2022 పండుగ వేడుకలు వైభవంగా జరిగాయి. ఉగాది ఉత్సవాలను తెలుగు సంఘం సభ్యులు మ్యూనిచ్‌లోని సమావేశమై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలతో తెలుగుదనం ఉట్టిపడేలా వేడుకలను జరుపుకున్నారు.మంచు కారణంగా వాతావరణం చాలా అధ్వాన్నంగా ఉన్నప్పటికీ...ఉగాది-2022 పండుగ వేడుకలను జరుపుకోవడానికి తెలుగువారు భారీ సంఖ్యలో హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మ్యూనిచ్ కాన్సులేట్ జనరల్ (%జ+×%) విచ్చేశారు.

గత 5 సంవత్సరాలుగా పిల్లల కోసం తెలుగు తరగతులను మన తెలుగు అసోసియేషన్ నిర్వహిస్తోంది. అంతేకాకుండా



పిల్లల కోసం మన తెలుగు బడి బృందం ఒక పాఠ్య పుస్తకాన్ని తయారు చేసింది. దీనిని ముఖ్య అతిథి మ్యూనిచ్ కాన్సులేట్ జనరల్ (CGI) ఆవిష్కరించారు.



వేడుకలకు విచ్చేసిన అతిథులందరికీ ఉగాది పచ్చడిని, పంచాగం శ్రవణం కూడా నిర్వహించారు. సభ్యులందరికీ సంప్రదాయ వంటకాలను మన తెలుగు అసోసియేషన్ ఏర్పాటు చేసింది.

## స్విట్జర్లాండ్‌లో ఉగాది వేడుకలు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్విట్జర్లాండ్ (సీహెచ్) జ్యూరిచ్‌లో ఉగాది వేడుకలు వైభవంగా జరిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట పాటలతో కనువిందుగా ఈ వేడుక సాగింది. స్విట్జర్లాండ్‌లో స్థిర పడిన 200 మంది తెలుగు ప్రజలు ఈ వేడుకలలో పాల్గొన్నారు. ఈ ఉగాది వేడుకలను తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్విటర్లాండ్ ప్రెసిడెంట్ గనికాంబ కడలి, జనరల్ సెక్రెటరీ డాక్టర్ దుర్గారావు కారంకి, ట్రెజరర్ మాధురి ముళ్ళపూడి , కల్చరల్ సెక్రెటరీ మాణిక్యవల్లి చాగంటి, స్పోర్ట్స్ సెక్రెటరీ రామచంద్ర వుట్టిలతో పాటు ఇతర తెలుగు అసోసియేషన్ సభ్యుల సహకారంతో నిర్వహించారు.

## కెనడాలో 'తాకా' ఆధ్వర్యంలో

కెనడా లో తెలుగు అలయెన్స్ ఆఫ్ కెనడా (తాకా) ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేణు కుందెమ్, అనిత సజ్జ, ఖాజిల్ మహమ్మద్, విద్య భవనం వ్యాఖ్యాతలు గా వ్యవహరించారు. తాకా అధ్యక్షులు కల్పనా మోటూరితోపాటు రంజిత హంసాల, రజిని లయం, గీత దేసు, వీణ మార్పిన జ్యోతి ప్రజ్వలనతో ఉగాది సంబరాలను ప్రారంభించారు. అనంతరం కెనడా - భారత దేశ జాతీయ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి టొరంటో ఇండియన్ కాన్సులేట్ జనరల్ అపూర్వ శ్రీవాస్తవ ముఖ్య అతిథిగా విచ్చేశారు.. అపూర్వ 'తాకా' విశిష్టత గురించి , టొరంటోలోని తెలుగు కమ్యూనిటీ కోసం తాకా వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి కొనియాడారు. తాకా అధ్యక్షులు కల్పన మోటూరి, తాకా కార్య వర్గ సంఘం సభ్యులు అపూర్వ శ్రీవాస్తవను సత్కరించారు.

అలాగే ఈ కార్యక్రమానికి ప్రధాన ధాత గెట్ హోమ్ రియాల్టీ రమేష్ గొల్లు , ఆనంద్ పేరిచర్ల ను సత్కరించారు. వారికి మొమెంటో అందజేశారు. ఈ సందర్భంగా తాకా కార్యవర్గం తాకా ప్రధాన వ్యవస్థాపక సభ్యులు చారి సామంతపూడి కమ్యూనిటీకి చేస్తున్న పలు రకాల సేవా కార్యక్రమాలని ఎంతగానో ప్రశంసించి చిరు సత్కారంతో గౌరవించారు. తాకా అధ్యక్షులు కల్పన మోటూరి తాకా వ్యవస్థాపకతను వివరిస్తూ తాకా చేస్తున్న కార్యక్రమాలను, ముఖ్యంగా గత రెండు సంవత్సరాలలో జరిపించిన కార్యక్రమాలను వివరించారు. టొరంటో లో ఉన్న తెలుగు పూజారి మంజునాథ సిద్ధాంతి ఉగాది పంచాంగ శ్రవణం గావించారు. ఆరు గంటల పాటు దాదాపు 35 సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసంగా.. ఉ




త్సాహంగా సాగింది. 130 కి పైగా చిన్నారులు పెద్దలు చేసిన తెలుగు సాంస్కృతిక.. చలన చిత్ర నృత్య ప్రదర్శనలు, ఫ్యాషన్ షో, పాడిన గీతాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో 1200 మందికి పైగా కెనడాలోని తెలుగు వారు పాల్గొని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన ఉపాధ్యక్షులు నాగేంద్ర హంసాల, కార్యదర్శి ప్రసన్న తిరుచిరాపల్లి, కోశాధికారి మల్లికార్జున చారి పదిర, సాంస్కృతిక కార్యదర్శి రాజారామ్ మోహన్ రాయ్ పుల్లంశెట్టి, డైరెక్టర్స్ అనిత సజ్జ, గణేష్ తెరాల,రాణి మద్దెల, యూత్ డైరెక్టర్స్ విద్య భావనం, ఖాజిల్ మహమ్మద్ , బోర్డు ఆఫ్ ట్రస్టీ చైర్మన్ మునాఫ్ అబ్దుల్, సభ్యులు రాఘవ అల్లం, సురేష్ కూన, వాణి జయంతి, ప్రవీణ్ పెనుబాక, ఇతర వ్యవస్థాపక చైర్మన్ రవి వారణాసి, సభ్యులు చారి సామంతపూడి, అరుణ్ లయం ,లోకేష్ చిల్లకూరు,రమేష్ మునుకుంట్ల, రాకేష్ గరికపాటి, శ్రీనాథ్ కుందూరు, రామ చంద్ర రావు దుగ్గిన అందరి వాలంటీర్లను తాకా అధ్యక్షులు కల్పన మోటూరి అభినందించారు.

# సెయింట్ లూయిస్ నగరంలో ఆకట్టుకున్న తానా మహిళా దినోత్సవ వేడుకలు



మిస్సోరి రాష్ట్రంలోని సెయింట్ లూయిస్ నగరంలో తానా సౌత్ సెంట్రల్ ప్రాంతీయ సమన్వయకర్త కిషోర్ యార్లగడ్డ మరియు మహిళా సమన్వయకర్త కిరణ్మయి బిత్ర ఆధ్వర్యంలో ఉత్తర అమెరికా తెలుగు సంఘం 'తానా' సౌత్ సెంట్రల్ టీం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు మహిళా సాధికారతకు ప్రతిబింబం అనేలా ఘనంగా నిర్వహించారు. తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి 'బ్రేక్ ది బయాస్' అనే థీమ్ తో ఈ వేడుకలు నిర్వహించడాన్ని అభినందించారు. అలాగే అన్ని విషయాలలోనూ మహిళలను ప్రోత్సహిస్తూ వారికి పెద్దపీట వేయడంలో తానా ఎప్పుడూ ముందుందన్నారు. వెంకట్ బిత్ర, కిషన్ బాగం, రామ్ కొల్లూరు, వెంకట్ గౌని, రామకృష్ణ కృష్ణస్వామి, నరేష్ అనతు మరియు నరేష్ జాస్తి రెజిస్ట్రేషన్ ఏరియాలో సహాయం చేసారు. స్థానిక హిందూ టెంపుల్ కమ్యూనిటీ సెంటర్లో నిర్వహించిన ఈ వేడుకలను టెంపుల్ అధ్యక్షులు డాక్టర్ రాజ్యలక్ష్మి నాయుడు, తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు, కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్ రాజా కసుకుర్తి, 2017 తానా కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ కూర్మనాథ్ చదలవాడ మరియు స్థానిక తానా నాయకులు రాజా సూరపనేని, విజయ్ సాక్షి, మురళి పుట్టగుంట, ఏమాష్ గుత్త మరియు కిశోర్ ఎరపోతిన జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. సుమారు 600 మంది పాల్గొన్న ఈ వేడుకలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అతిధుల ఉపన్యాసాలు, సరదా సరదాగా అట పాటలు, రాఫుల్ బహుమతులు, వైవిధ్యమైన శ్రీవారికి ప్రేమలేఖ, హెల్దీ కుకింగ్, పెయింటింగ్, నారీ శక్తి, ట్రెజర్ చెస్ట్, బొమ్మ బ్లాక్ బస్టర్ వంటి పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను సత్కరించారు. వేదిక అలంకరణ ముచ్చటగా ఉంది. వ్యాఖ్యాత సాహిత్య వింజమూరి మరియు గాయకులు శ్రీకాంత్ సందుగు తమ ఆట పాటలతో ప్రేక్షకులతో మమేకమై ఆద్యంతం కార్యక్రమాన్ని రక్తి కట్టించారు. కొన్ని పాటలకు మహిళలందరూ డాన్స్ చేస్తూ ఆహ్లాదంగా గడిపారు. సిగ్నేచర్ ఇండియా, కర్రీ క్లబ్ మరియు బావర్చి రెస్టారెంట్స్ అందించిన విందు భోజనం బహు పసందుగా ఉంది. చివరిగా స్పాన్సర్స్ మరియు శ్రీనివాస్ పర్వతనేని, శేషు ఇంటూరి, మురళి పుట్టగుంట, రామ్మోహన్ పదురు, అలాగే హాజరైన మహిళామణులు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేయడంతో మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతంగా ముగించారు.




## న్యూజెర్సీలో ఘనంగా నాటా మహిళా దినోత్సవ వేడుకలు

న్యూజెర్సీలో ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. న్యూజెర్సీలోని రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. నాటా నేషనల్ ఉమెన్స్ కమిటీ చైర్ ఉషారాణి చింత ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. నాటా న్యూజెర్సీ నాయకులు హరినాథ రెడ్డి వెల్కూర్ (ప్రెసిడెంట్ ఎలక్ట్), శరత్ మందపాటి (జాయింట్ సెక్రటరీ), శ్రీకాంత్ పెనుమాడ (బోర్డ్ డైరెక్టర్), అన్నారెడ్డి (బోర్డ్ డైరెక్టర్), లక్ష్మీ నారాయణ గోపిరెడ్డి (బోర్డ్ డైరెక్టర్), అంజిరెడ్డి సాగం రెడ్డి (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్), నగేష్ ముక్కామల్ల (ఐవిపి), సుజాత వెంపరాల (స్పిర్చువల్ చైర్), భానోజి రెడ్డి (ఆర్చివ్స్ అండ్ రికార్డ్స్ చైర్), మనోహర్ కదివిటి (నాటా ఫౌండేషన్ – ట్రస్ట్ ఫండ్ చైర్), రాఘవరెడ్డి గోశాల పాస్ట్ ప్రెసిడెంట్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా అటార్నీ దియ ఎ మాథ్యూస్, కిమ్ గిల్ లా ఆఫీస్, ది పింక్ ఫౌండేషన్‌కు చెందిన కోమ్లిక గిల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి న్యూజెర్సీకి చెందిన మహిళా నాయకులు మంజు భార్గవ, ప్రమీల గోపు, తన్య జుర్రు, రషి శంషాబాద్, దేవి ప్రసాద్, బిందు మాదిరాజు, జ్యోతి వంగల, విజయ రమేశ్, అనురాధ అరుణ్, కృష్ణవేణి, మనోహర బోగ, అనిత మీసాల, కల్పన అమ్ముల, ప్రసూన కడివెటి, హైమావతి రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ఆకట్టుకున్న టాంటెక్స్ మహిళా దినోత్సవ వేడుకలు

ఉత్తర టెక్సస్ తెలుగు సంఘం 'టాంటెక్స్' డల్లాస్ నగరంలోని ఫుడిస్తాన్ రెస్టారెంట్ లో మార్చి 13వ తేదీ ఆదివారం రోజున మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించింది. అధ్యక్షులు ఉమా మహేష్ పార్నపల్లి ఆధ్వర్యాన, వనితా వేదిక నాయకులు కళ్యాణి తాడిమేటి మరియు కార్యనిర్వాహక బృంద సభ్యులు, లక్ష్మీ అన్నపూర్ణ పాలేటి, శరత్ రెడ్డి ఎర్రం, సురేష్ పఠనేని , నీరజ కుప్పచ్చి, స్రవంతి యర్రమనేని, మాధవి లోకిరెడ్డి, శ్రీనివాసులు బసాబత్తిన , రఘునాథ రెడ్డి కుమ్మెత , శ్రీనివాస పాతపాటి, సరిత ఈదర, పాలక మండల బృందం అధిపతి వెంకట్ ములుకుట్ల, ఉపాధిపతి అనంత్ మల్లవరపు, సభ్యులు గీతా దమ్మన తదితరుల సహకారంతో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రచయిత బలభద్రపాత్రుని రమణి ని మరియు 2020 సంవత్సరంలో మహమ్మారి సమయంలో టాంటెక్స్ ద్వారా సమాజానికి చేసిన సేవలకుగాను వైద్యులైన డా. పారో ఖౌష్, డా. సుజాత క్రిష్నన్, డా.సుప్రియ వంటి మహిళా నాయకులను సత్కరించారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన కాలిన్ కౌంటీ కమీషనర్ సుసాన్ ఫ్లెచర్, సోషియాలజీ ప్రొఫెసర్ నందిని వెలగపూడి, ప్రతినిధి సభ అభ్యర్థి, క్రోండా థిమెస్చ్, నాటా అధ్యక్షులు డా. శ్రీధర్ కోర్సపాటి మరియు డా. ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు మహిళలను ఉద్దేశించి ప్రసంగించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# నేత్రపర్వంగా యాదాద్రి మహా కుంభసంప్రోక్షణ



ఆరేళ్ళ సుదీర్ఘ నిరీక్షణ తర్వాత యాదాద్రిలో మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమం ఇటీవల వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా నిర్వహించిన పంచకుండాత్మక మహాయాగాలు, అభిషేకాలు, హవనాలు, ఆదివాసాలు, అభిషేక పర్వాలతో యాదాద్రి పులకించింది. యాదాద్రిలో ఆలయ ఉద్ఘాటన ప్రక్రియలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కీలకమైన మహా కుంభ సంప్రోక్షణ కన్నులపండుగగా జరిగింది. సీఎం కేసీఆర్ సమక్షంలో దివ్య విమాన గోపురంపై శ్రీ సుదర్శన చక్రానికి యాగ జలాలతో సంప్రోక్షణ నిర్వహించారు. ప్రధానాలయం గోపురాలపై కలశాలకు కుంభాభిషేకం.. ఏడు గోపురాలపై ఉన్న కలశాలకు కుంభాభిషేకం, సంప్రోక్షణ.. ఆలయ రాజగోపురాలపై స్వర్ణ కలశాలకు రుత్వికులతో సంప్రోక్షణ నిర్వహించారు. ఈ ప్రక్రియ పూర్తైన తర్వాత కేసీఆర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు మిగిలిన ఆలయ గోపురాలకు సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బంగారు కవచ మూర్తులతో బాలాలయం నుంచి ప్రధానాలయం చుట్టూ శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. శోభాయాత్రలో కేసీఆర్ తోపాటు ఆయన కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

దాదాపు ఆరేండ్లపాటు.. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పర్యవేక్షణలో.. సాగిన పునర్నిర్మాణ మహా క్రతువు అనంతరం యాదాద్రి గర్భాలయం ద్వారాలు ఏకాదశి సోమవారం రోజున మళ్లీ తెరుచుకున్నాయి. ఏడురోజులపాటు నిర్విరామంగా సాగిన పంచకుండాత్మక మహాయాగం మహా పూర్ణాహుతితో పరిసమాప్తమైంది. యాదాద్రి నవీన గోపురాలకు ముఖ్యమంత్రి సహా యావత్ మంత్రిగణం సమక్షంలో మహా కుంభ సంప్రోక్షణ కార్యక్రమం జరిగింది. అంతరాలయంలో మూలవరులకు ముఖ్యమంత్రి దంపతుల తొలిపూజల అనంతరం.. ఏండ్ల తరబడి వేచిచూస్తున్న భక్తకోటికి స్వామివారి అనుగ్రహ దర్శనం లభించింది. అత్యద్భుతంగా పునర్నిర్మాణమైన యాదాద్రి భవ్యమైన ఆలయం శోభాయమానంగా వెలుగులీనింది. మహాకుంభ సంప్రోక్షణ అనంతరం మూలవరులు దివ్యమంగళ రూపు స్వయంభువులకు సీఎం దంపతుల తొలి పూజలు చేశారు. అనంతరం ప్రధానాలయంలో ముఖ్యమంత్రికి పండితులు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. తరువాత ఉత్తర రాజగోపురం ఎదురు గా ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వాములైన అధికారులు, స్థపతులను సన్మానించారు. వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు, ఆలయ ఈఓ ఎన్ గీత, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయి, ప్రధాన స్థపతి సుందరరాజన్, స్థపతి ఆనంద్ వేలును సీఎం కేసీఆర్ సత్కరించారు. స్తపతులు ఆర్కిటెక్ట్ మధుసూదన్, ల్యాండ్ స్కేప్ అడ్వైజర్ రాజేందర్‌రెడ్డి, శిల్పులు బాలాజీ, అందియాప్పన్, ముని, వెంకట్‌రెడ్డి, రబానీ, యూనీశ్, సుబ్బారావు, మురుగేషన్, శ్రవణం, సెల్వకుమార్, గణేశన్, మనోహరన్, సత్తివేలు, సుధాకర్, ఖాజా, రవీంద్రాచారి, బందెయ్య, త్యాగరాజన్, సె ల్వం, మణి, కృష్ణన్, మధు, రవీందరన్, జియో టెక్నికల్ ఇంజినీర్ బాబురావు, వరంగల్ నీట్ డైరెక్టర్ ఎన్ వీ రమణారావు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపా ల్ రమేశ్‌రెడ్డి, ఆడిటర్ మురళీకృష్ణ, ఈఎన్‌సీ (రోడ్స్) రవీందర్‌రావు, ఈఎన్‌సీ (బిల్డింగ్స్) గణపతిరెడ్డి, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ వసంత్‌నాయక్, విద్యుత్ ఎస్‌ఈ లిం గారెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేశ్వర్‌రెడ్డి, విద్యుత్ ఈఈ రామారావు, సివిల్ ఈఈ దయాకర్‌రెడ్డిని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సన్మానించారు.

మహాకుంభ సంప్రోక్షణ తరువాత స్వయంభువుల దర్శనానికి సాధారణ భక్తులను అనుమతించారు. ఆరేండ్ల సుదీర్ఘ విరామం తరువాత మూలవరుల దర్శనం కలుగటంతో భక్తులు క్యూలైన్లలో రాత్రివరకు నిరీక్షించి స్వామివారిని దర్శించుకొన్నారు. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం అద్భుతమని, ధార్మిక, శిల్పకళా నైపుణ్యం కండ్లకు కట్టేలా రూపుదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని భక్తులు కొనియాడారు.







నెదర్లాండ్ పర్యటనలో రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ మరియు శ్రీమతి సవిత కోవింద్



తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ TTA మెగా కన్వెన్షన్ 2022– TTA న్యూయార్క్ ఫండ్ రైజింగ్ కార్యక్రమం



డల్లాస్ లో NATS వారి మిని తెలుగు సంబరాల్లో పాల్గొన్న NRIs.



# 'సర్కారు వారి పాట'

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'సర్కారు వారి పాట' సినిమాపై ఆయన ఫ్యాన్స్ బోలెడన్ని ఆశలు పెట్టుకున్నారు. గీత గోవిందం ఫేమ్ పరశురామ్ దర్శకత్వంలో భారీ హంగులతో రుపొందిస్తున్నఈ సినిమా షూటింగ్ చివరిదశకు చేరుకుంది. మే నెల 12వ తేదీన ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్న నేపథ్యంలో ఒక్కొక్కటిగా రిలీజ్ చేస్తున్న అప్‌డేట్స్ మహేష్ అభిమానుల్లో ఉన్న ఆతృతను రెట్టింపు చేస్తున్నాయి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టడం ఖాయం అంటున్నారు. ఈ సినిమా పాన్ ఇండియా సినిమాల రికార్డులను రీచ్ అవుతుంది అనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు సూపర్ స్టార్ ఫ్యాన్స్.

పరశురామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కీర్తీ సురేశ్ హీరోయిన్‌గా నటిస్తుంది. మైత్రీ మూవీ మేకర్స్, జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్, 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌లపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రం లో మహేశ్ బ్యాంకు ఉద్యోగిగా కనిపించనున్నాడు. 'సర్కారు వారి పాట' సినిమాలో తమన్ బాణీలు స్పెషల్ అట్రాక్షన్ కాబోతున్నాయని ఇప్పటికే విడుదల చేసిన రెండు సాంగ్స్ ప్రూవ్ చేశాయి. మొదట 'కళావతి' సాంగ్ వచ్చి రికార్డులు తిరగరాయగా.. ఆ తర్వాత వచ్చిన 'పెన్నీ సాంగ్' యూ ట్యూబ్‌ని షేక్ చేసింది. ఈ సినిమా పోస్టర్లు కూడా ఆకట్టుకునేలా ఉన్నాయని, సినిమా కూడా అదిరిపోయేలా ఉంటుందని మహేష్ అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# హరిహరవీరమల్లు... వీరోచితమేనా?

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మళ్ళీ సినిమాల్లో నటించడంలో స్పీడు పెంచారు. దాదాపు మూడున్నరేళ్ల విరామం తరువాత రీమేక్ మూవీ 'వకీల్ సాబ్'తో శుభారాంభాన్ని అందించిన పవన్ కల్యాణ్ అదే ఊపుతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలని చేస్తున్నారు. 'భీమ్లానాయక్' సక్సెస్‌తో తన హవా తగ్గలేదని చాటుకున్నారు. ఈ చిత్రాలకు ముందే మొదలైన పీరియాడికల్ మూవీ 'హరి హర వీరమల్లు'. టాలెంటెడ్ డైరెక్టర్ క్రిష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఈ మూవీ కరోనా మహమ్మారి ప్రబలడానికి ముందే మొదలైంది. 15 రోజుల షూటింగ్ తరువాత కోవిడ్ కారణంగా ఆగిపోయింది. ఇది పవన్ కల్యాణ్ నటిస్తున్న 27వ సినిమాగా మొదలైంది. ఇటీవల వరుసగా భారీ చిత్రాల షూటింగ్ లు ప్రారంభమైన నేపథ్యంలో పవన్ పై కీలక ఘట్టాలని చిత్రీకరించారు. 'హై వోల్టేజ్ యాక్షన్ ఎపిసోడ్‌తో ఈ సినిమా ఆకట్టుకుంటుందని చెబుతున్నారు. యాక్టింగ్‌తోనే కాదు..మార్షల్ ఆర్ట్స్ తో కూడా అభిమానులను ఎంటర్ టైన్ చేసే యాక్టర్‌గా పవన్ కల్యాణ్ పేరు తెచ్చుకున్నాడు. ఈ స్టార్ యాక్టర్ ఇప్పటికే నటించిన కొన్ని సినిమాల్లో ఎక్కడో ఒక చోట మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాన్ని సిల్వర్ స్క్రీన్‌పై చూపిస్తూ వస్తున్నాడు. పవన్ నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రాల్లో ఒకటి హరిహర వీరమల్లు 17వ శతాబ్దంలో మొగలుల కాలం నాటి వీరమల్లు జీవిత కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలోబాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, శ్రీలంక బ్యూటీ జాక్వెలిన్ ఫెర్నాండేజ్, ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ కీ రోల్స్ పోషిస్తున్నారు.



Sri Venkateshwara Infra Developers

# Sri Venkateshwara Developers

## Completed Projects :

Sri Venkateshwara's Electronic County @ Maheswaram
DTCP Approved Layout
Confirmed In LP No. 299/08/HRO/H2

Sri Venkateshwara's NASA COUNTY @ Annaram Village
DTCP Approved Layout

Sri Venkateshwara's Orange County @ Shadnagar & Raikal

Sri Venkateshwara's Fab City Pendyal Village, Maheswaram
DTCP Approved Layout

## Ongoing Projects :

Sri Venkateshwara's New City Enclave @ Kothur

Phase 2 Nasa County @ Raikal, Shadnagar.

Samruddhi farms @ Arutla, Kandi.

hmda Approved Layout
000023/LO/Plg/HMDA/2020

DTCP Approved Layout
T.L.P. No. 257/2021/H

30 Acres of Prestigious Mega Farm Project

For Bookings Please Call : **72879 37702**

Visit us : www.svinfradevelopers.com/



SRI VENKATESHWARA INFRA DEVELOPERS
P.V.R Complex Building, 2nd Floor, Near Appolo Pharmacy, Shaikpet Dargha, Hyderabad.





# కాక్షాయని ఇన్‌ఫ్రా డెవలపర్స్

రియల్ ఎస్టేట్ రంగంలో 20 సంవత్సరాల అనుభవంతో వివిధ ప్రాజెక్టులను చేపట్టి సక్సెస్‌ఫుల్ బిజినెస్‌మ్యాన్‌గా మల్లిఖార్జున్ తమ్మినేని పేరు తెచ్చుకున్నాడు. 7 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి ఇప్పుడు 8వ ప్రాజెక్టును చేపట్టారు. భువనేశ్వర్ హైట్స్ పేరుతో కొత్త ప్రాజెక్టును ఇటీవలే ఆయన ప్రారంభించారు. దాదాపు 100 ఎకరాల ఈ మెగా రెసిడెన్షియల్ టౌన్‌షిప్ ఆలేరుకు సమీపంలోని చిన్న కందుకూరు దగ్గర, వరంగల్ హైవే ఫేసింగ్‌కు సమీపంలో ఈ ప్రాజెక్టు ఉంది. యాదగిరిగుట్ట నుంచి 5 నిముషాల్లో ఈ ప్రాజెక్టు ప్రాంతానికి వాహనంలో చేరుకోవచ్చు. ఘట్‌కేసర్ ఓఆర్‌ఆర్ నుంచి 25 నిముషాల్లో డ్రైవ్ చేసుకుని రావచ్చు. వంగపల్లి, ఆలేరు రైల్వేస్టేషన్ నుంచి కాలినడకన చేరుకోవచ్చు. కొలనుపాక, జైన్‌టెంపుల్, ఆర్కియాలజీ మ్యూజియం, శ్రీ సోమేశ్వరస్వామి టెంపుల్ వంటి టూరిజం ప్రాంతాలకు దగ్గరలో ఈ ప్రాజెక్టు ప్రాంతం ఉంది. ఈ ప్రాజెక్టు చుట్టుప్రక్కలా ఎడ్యుకేషన్ సంస్థలు ఉన్నాయి. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, సదుపాయాలు, సౌకర్యాలు ఉన్న ఈ ప్రాజెక్టును కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా నిర్మించనున్నారు. అలాగే ఈ ప్రాజెక్టుకు డిటిసిపి అనుమతి, రెరా అనుమతి ఉంది. ఫేజ్ 1,2,3,4,5గా ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.

ఇతర వివరాలకు ప్రాజెక్టు బ్రోచర్‌ను చూడవచ్చు.

ప్రాజెక్టు ముఖ్యాంశాలు :

100 ఎకరాల్లో హౌసింగ్ ప్రాజెక్టు
గ్రాండ్ ఎంట్రన్స్ ఆర్చ్
40ఫీట్ మెయిన్ రోడ్, దీంతోపాటు ఫుట్‌పాత్‌లు అదనం, సిసి రోడ్లు
చిన్నారుల ఆటస్థలం, ఎవెన్యూ ప్లాంటేషన్
వందశాతం ఎకో ఫ్రెండ్లీ వెదర్
ఆకర్షణీయంగా పార్క్‌ల ఏర్పాటు






















# SAMOOHA
## PROJECTS PVT LTD

hmda Growing Global

APPROVED LAYOUT

APPROVED DTCP APPROVED




### SAMOOHA Central Amazon City
@Meerkhanpet

LP NO: 000276/LO/PLG/HMDA/2021

- Srisailam Highway to Sagar Highway Conncting 100ft Road facing
- Meerkhanpet Village Kandukuru Mandal, R.R. Dist
- Close to Amazon Data Center, 20,000 Employment
- 1.5 KMS to Pharmacity @19,333 Acres
- Pharmacity 6,00,000 Employment
- Near to Eliminedu Aerospace @500 Acres
- HMDA Approved Layout

### SAMOOHA Pharma Avenue
@Nandiwanaparthy

LP NO: 280/2020/H

- 300Mts to Pharma City @ 19,333 Acres
- Close to Amazon Data Center, 20,000 Employment
- Proposed 100ft Road Facing
- Close to Ghanta Foods
- SPOT Registration
- Pharmacity 6,00,000 Employment
- Near to Eliminedu Aerospace @ 500 Acres
- DTCP Approved Layout

### SAMOOHA Golden Gate
@Yacharam

LP NO: 200/2021/HRO/HI

- Nagarjuna Sagar Road Highway Facing Residential Township @ 100 Acrs
- Multiplex, Mall, Commercial Complex, Villas, Open Plots
- Adjacent to Pharma City Gate @ 19,333 Acres
- Near to Amazon Data Center Campus @ 150 Acres
- Near to Eliminedu Aerospace @ 500 Acres
- Near to BDL - Ibrahimpatnam @ 500 Acres
- Near to BEL Company @ 123 Acres

Contact: 040 -42613261

www.samoohaprojects.com | info@samoohaprojects.com

RNI APTEL/ 2010 / 34498

PREMIUM VILLA PLOTS

Projects By

# KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

DTCP LAYOUT

TLP. No. 29/2019/DTCPO/YDRB

100 Acres DTCP Mega Housing Project

# Bhuvaneswar Heights

## Phase - 1,2,3,4&5

@ Chinna Kandukur, Yadadri Bhongiri Dist.

*a 100 Acers DTCP Mega Housing Project with Attractive and Comforts*
*The Special Attractions of the Venture is that : In 1 Acer Land we will be constructed*
*a commercial huge Hotel with all Amenities*



LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

*Beautiful Investments for Peaceful Life.....*

*Warm Welcome to*
URBAN FARMING COMMUNITY

# Surabhi gardens-1&2

## Farms & Resorts @ Kolanupaka



**Corporate Office :** # 3-6-317, 3rd Floor, SBH Colony, Above Telangana Grameena Bank, Near L.B. Nagar Metro Station, L.B. Nagar, Hyderabad.

Call : +91 98666 67353